RNI-TELTEL/2017/72695

26 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :172

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ప్రపంచస్థాయి విద్యను గిరిపుత్రులకు అందిస్తున్నాం..

- సాలూరు సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి
- సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నా గిరిజనుల జీవితాలు మారుస్తుంది
- నన్ను గుండెల్లో పెట్టుకున్న నా గిరిజన జాతికి కృతజ్ఞతలు
- 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం మనకు వచ్చిన విశ్వవిద్యాలయం ఇది
- ట్రైబల్ యూనివర్సిటీ మంజూరుచేసిన ప్రధానికి ధన్యవాదాలు
- నాలుగేళ్ల పాలనలో మీ బిడ్డ గిరిజనుల అభ్యున్నతికి పాటుపడ్డాడు
- విద్యా, వైద్యం, వ్యవసాయం, సామాజిక, ఆర్థికం, రాజకీయంగా ప్రాధాన్యం ఇచ్చాం
- గిరిజన చెల్లికి, అన్నకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చి నా పక్కనే కూర్చోబెట్టుకున్నా..
- జీవన ప్రమాణాలు మెరుగుపరిచి మిగతా ప్రపంచం దోపిడీ నుంచి గిరిజనులను రక్షించాం
- గిరిజన ప్రాంతాల్లో మూడు మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయి
- సాలూరులో ట్రైబల్ వర్సిటీ, కురుపాంలో ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ నిర్మిస్తున్నాం
- ఎస్సీ, ఎస్టీ కాలనీలు, గిరిజన తండాల్లో నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- 4.58 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ సరఫరా కోసం రూ.410 కోట్లు ఖర్చు చేశాం
- డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా 58.39 లక్షల గిరిజన కుటుంబాలకు ప్రయోజనం కలిగిస్తూ రూ.16,805 కోట్లు అందించాం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** "గిరిజనులు స్వచ్ఛమైన మనసు కలిగినవారు. కల్మషం లేని మనుషులు. మన గిరిజనులు ప్రపంచంతో పోటీ పడే గొప్ప అడుగుకు సాలూరు నుంచి బీజం ప్రడింది. మనం ఈరోజు శంకుస్థాపన చేసిన కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ రాబోయే రోజుల్లో గిరిపుత్రుల జీవితాల్లో ఉన్నత విద్యాకాంతులు నింపడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. రూ.834 కోట్లతో మూడు సంవత్సరాల్లో జాతికి అంకితం చేయబోయే గొప్ప ప్రాజెక్టుకు అడుగు వేశాం" అని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విజయనగరం జిల్లా సాలూరులోని మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో సుమారు రూ.834 కోట్లతో 561.88 ఎకరాల్లో నిర్మిస్తున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి కేంద్రమంత్రి ప్రధాన్‌తో కలిసి సీఎం వైయస్ జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గిరిపుత్రులను ఉద్దేశించి సీఎం వైయస్ జగన్ ప్రసంగించారు.

**ముఖ్యమంత్రి వైయస్ జగన్ పూర్తి ప్రసంగం..**

చిక్కటి చిరునవ్వులు, చెరగని ఆప్యాయతల మధ్య దేవుడి ఆశీస్సులతో మరో మంచి కార్యక్రమానికి శంకుస్థాపన చేశాం. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు అభినందనలు తెలియజేస్తున్నాను. నన్ను నిరంతరం గుండెల్లో పెట్టుకున్న నా గిరిజన జాతికి మీ తమ్ముడిగా, మీ అన్నగా, మీ బిడ్డగా మీ జగన్ ఎప్పటికీ రుణపడి ఉంటాడని తెలియజేస్తున్నాను. సభకు విచ్చేసిన ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు,

వివరాలు 2లో..

## తొలిసారి సచివాలయానికి వచ్చిన గవర్నర్ తమిళిసై

- సీఎం కేసీఆర్ తో కలిసి ప్రార్థనా మందిరాలు ప్రారంభించిన గవర్నర్
- గుడి, మసీదు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఇరువురు
- ఇన్నాళ్లూ ఉప్పు- నిప్పుగా ఉన్న గవర్నర్, సీఎం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నూతనంగా నిర్మించిన ప్రార్థనా మందిరాల ప్రారంభోత్సవంలో ఈ రోజు అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఇన్నాళ్లు ఉప్పు, నిప్పుగా ఉన్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం కేసీఆర్ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగానే సచివాలయానికి చేరుకున్న సీఎం కేసీఆర్ తర్వాత వచ్చిన గవర్నర్ కు సాదర స్వాగతం పలికారు. ఆమెతో కలిసి సీఎం కేసీఆర్ నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం చర్చి, మసీదులను కూడా ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తర్వాత గవర్నర్ ను రాష్ట్ర ప్రభుత్వం తరఫున సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కొత్త సచివాలయం నిర్మించిన తర్వాత ఆ ప్రాంగణంలోకి గవర్నర్ రావడం ఇదే తొలిసారి కావడం విశేషం. సచివాలయ ప్రారంభోత్సవం సమయంలో తనకు ఆహ్వానం లభించలేదని గవర్నర్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే, నిన్న మంత్రిగా మహేందర్ రెడ్డి ప్రమాణస్వీకారం కోసం రాజ్ భవన్ కు వెళ్లిన సీఎం కేసీఆర్.. గవర్నర్ తో 20 నిమిషాల పాటు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగానే సచివాలయంలో ప్రార్థన మందిరాల ప్రారంభోత్సవాలకు ఆహ్వానించగా గవర్నర్ హాజరయ్యారు.

## స్ట్రాంగ్ లీడర్ కావాలా? రాంగ్ లీడర్ కావాలా?

### కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమన్న హరీశ్ రావు

### రాష్ట్రానికి పేపర్ లీడర్ కావాలా? ప్రాపర్ లీడర్ కావాలా? అని ప్రశ్న

### ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్ తెలంగాణ అన్న మంత్రి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో ఎవరెన్ని ట్రిక్స్ చేసినా కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణకు స్ట్రాంగ్ లీడర్ కావాలా? లేక రాంగ్ లీడర్ కావాలా? ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ... ఇదివరకు ఎంబీబీఎస్ చదవాలంటే ఇతర దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ తెలంగాణ సిద్ధించాక ఇక్కడ ఉంటూనే వైద్య విద్య చదివే అవకాశం వచ్చిందన్నారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ చొప్పున ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. మన రాష్ట్ర విధానాన్ని చూసి కేంద్రం ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ విధానాన్ని తీసుకువచ్చిందన్నారు.

ప్రజలకు మంచి చేసే పనులు మీడియాలో ఎక్కువగా కనిపించవని, కానీ ఎదుటి వారిని తిడితే వార్తల్లో

వివరాలు 2లో..

## రాజకీయాలకు స్వస్తి చెబుతానని సీఎంకు చెప్పా... కానీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖమ్మం జిల్లా ప్రజల కోసం ఎన్నికల్లో నిలబడతానని చెప్పారు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. తల నరుక్కుంటా తప్ప.. ఎక్కడా తలవంచేది లేదన్నారు. తన వల్ల ఎవరూ తలదించుకోవద్దన్నారు. జిల్లాతో రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవాలనుకున్నానని తుమ్మల అన్నారు. రాజకీయాలకు స్వస్తి పలుకుతానని సీఎంకు కూడా చెప్పిన కానీ.. ప్రజల ఆందోళన, అభిమానం చూశాక తన మనసు మార్చుకున్నానని చెప్పారు. జిల్లా ప్రజల కోసమే రాజకీయ జీవితం తప్ప..తనకు పాలిటిక్స్ అవసరం లేదన్నారు తుమ్మల.గోదావరి జలాలతో జిల్లా ప్రజల కాళ్లు కడిగే వరకు రాజకీయాల్లో కొనసాగుతానని చెప్పారు తుమ్మల. జిల్లా ప్రజలపై తనకు నమ్మకం

వివరాలు 2లో..

## ఇండియా కూటమి బీజేపీకి ప్రత్యామ్నాయం కానే కాదు



### కాంగ్రెస్, బీజేపీ సుదీర్ఘకాలం దేశాన్ని పాలించాయన్న ఒవైసీ

### కాంగ్రెస్, బీజేపీ ప్రమేయం లేని మూడో ప్రత్యామ్నాయం అవసరమని వెల్లడి

### ఇండియా కూటమి ఓ పెద్దమనుషుల క్లబ్ అని వ్యాఖ్యలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇండియా కూటమిపై స్పందించారు. ఇండియా కూటమి బీజేపీకి ప్రత్యామ్నాయం కానే కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ దేశాన్ని సుదీర్ఘకాలం పాటు పాలించాయని, దేశంలో

వివరాలు 2లో..

### తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందడి..

## కాంగ్రెస్ టికెట్ కోసం భారీగా దరఖాస్తులు!

- ఆశావహుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ పార్టీ
- చివరి రోజు కావడంతో భారీగా దరఖాస్తులు
- నాగార్జున సాగర్ నుంచి జానారెడ్డి కొడుకులు అప్లై
- ముషీరాబాద్ నుంచి అంజన్ కుమార్, అనిల్ కుమార్ యాదవ్ దరఖాస్తు

వివరాలు 2లో..



## బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకు రావాలి

### రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని వెల్లడి

### సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారన్న మంత్రి

### సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు సమష్టిగా కృషి చేస్తామని మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత (శుక్రవారం) మొదటిసారి మొయినాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నార న్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ

వివరాలు 2లో..

# ప్రపంచస్థాయి విద్యను గిరిపుత్రులకు అందిస్తున్నాం..

- మొదటి పేజి తరువాయి

ప్రతి సోదరుడికి, ప్రతి స్నేహితుడికి నిండుమనసుతో రెండు చేతులు జోడించి పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గిరిజన ప్రాంతంలో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ శాశ్వత భవనాల నిర్మాణానికి సంబంధించి పునాదులు వేస్తున్నాం. దాదాపు రూ.834 కోట్ల ప్రాజెక్టు మరో మూడు సంవత్సరాల్లో జాతికి అంకితం చేయబోయే గొప్ప అడుగు వేశాం. ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు దేశ ప్రధాని నరేంద్రమోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గిరిజన యూనివర్సిటీ 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం మనకు వచ్చిన విశ్వవిద్యాలయం ఇది. మనం శంకుస్థాపన చేసిన సెంట్రల్ యూనివర్సిటీ రాష్ట్రంలో రెండవది. మరీ ముఖ్యంగా ఈ ప్రాజెక్టు గిరిపుత్రుల జీవితాల్లో ఉన్నత విద్యాకాంతులు నింపడానికి రాబోయే రోజుల్లో ఎంతగానో ఉపయోగపడుతుంది. గిరిజన మిత్రుడికి, గిరిజన పక్షపాతిగా రాబోయే రోజుల్లో మన గిరిజనులు ప్రపంచంతో పోటీ పడే గొప్ప అడుగుకు సాలూరు నుంచి బీజం పడబోతోందని సగర్వంగా తెలియజేస్తున్నాను. మామూలుగా నా మనసులో ఎప్పుడూ ఉండేది.. గిరిజనులు స్వచ్ఛమైన మనసులు కలిగినవారు. కల్మషం లేని మనుషులు. తరతరాలుగా వారిని వెంటాడుతున్న పేదరికం.. ఇప్పటికీ మిగతా ప్రపంచంతో సమం కాని వారి జీవన ప్రమాణాలు, ప్రత్యేకించి వారి జీవితాలను మార్చే విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఇప్పటికీ భావి ప్రపంచంతో అడుగులు వేయడంలో వెనకాలే ఉన్నారు. ఈ రోజు గర్వంగా చెబుతున్నాను.. ఈ నాలుగు సంవత్సరాల పరిపాలనలో మీ బిడ్డ ప్రభుత్వంలో విద్యాపరంగా, వైద్యపరంగా, వ్యవసాయ పరంగా, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, జెండర్ పరంగా మనందరి ప్రభుత్వం గిరిజనులను గుండెల్లో పెట్టుకొని అడుగులు వేసిందని సగర్వంగా చెబుతున్నాను. మారుతున్న ప్రపంచంలో వారి జీవన ప్రమాణాలను పెంచడానికి, మిగతా ప్రపంచం దోపిడీ నుంచి గిరిజనులను రక్షించాం. వారికి ఉన్నత విద్యను, ప్రపంచంలో నిలబెట్టే విద్యను వారికి అందించాలి. అలాంటి సంకల్పంతోనే తరతరాలుగా నిర్లక్ష్యానికి గురైన నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ సోదరుల కోసం ప్రాథమిక విద్య దగ్గర నుంచి ఉన్నత విద్య వరకు అన్ని దశల్లోనూ వారు చదువుకునే మీడియం దగ్గర నుంచి వారికి అందే సదుపాయాల వరకు అన్నింటిలోనూ నాలుగు సంవత్సరాల కాలంలో మీ బిడ్డ ప్రభుత్వంలో విప్లవాత్మక మార్పులతో అడుగులు ముందుకు వేశాం.

గిరిపుత్రుల అభివృద్ధి పట్ల మనందరి ప్రభుత్వం ఎంత బాధ్యతతో, ఎంత దూరదృష్టిలో వ్యవహరిస్తుందో నాలుగు మాటల్లో వివరిస్తా..

విద్యా సాధికారత కోసం, ప్రపంచంలో వారు పోటీపడే పరిస్థితి రావాలని, ఆ పోటీలో మన పిల్లలు గెలవాలని, వారు చదువుకునే మీడియంలో మార్పులు తీసుకువచ్చాం. గవర్నమెంట్ బడులు ఇంగ్లిష్ మీడియం వైపు అడుగులు వేసే పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది.

3వ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్లు అనే కాన్సెప్ట మన గవర్నమెంట్ బడుల్లో అమలవుతుంది.

నాడు%--%నేడుతో వారు చదువుతున్న స్కూళ్ల రూపురేఖలు అన్నీ పూర్తిగా మారి కనిపిస్తున్నాయి.

విద్యా కానుకతో బడి పిల్లల రూపాన్ని, బైలింగ్వల్ టెక్ట్స్ బుక్స్‌తో వారి పాఠ్య పుస్తకాలను కూడా మార్చగలిగాం.

గిరిజన ప్రాంతంలో చిన్న పిల్లల నుంచి బాలింతలు, గర్భవతులను కూడా బాగా చూసుకునే కార్యక్రమం దిశగా అడుగులు వేస్తూ సంపూర్ణ పోషణ ప్లస్, చిన్న పిల్లలకు గోరు ముద్ద స్కీమ్‌తో వారు తినే ఆహారంలో కూడా మార్పులు తీసుకురాగలిగాం.

గవర్నమెంట్ బడుల్లో 6వ తరగతి నుంచి ప్రతి క్లాస్ రూమ్‌ను డిజిటలైజ్ చేస్తూ.. ఇంటరాక్టీవ్ ఫ్లాట్ ప్యానల్స్ ప్రతి క్లాస్ రూమ్‌లోనూ ఏర్పాటు చేస్తున్నాం.. ఇవి కనిపిస్తున్నాయని చెప్పడానికి గర్వపడుతున్నాను.

మన పిల్లల చదువుల్లో వేగం పెంచుతూ గవర్నమెంట్ బడుల్లో చదువుతున్న పిల్లలు 8వ తరగతికి వస్తే వారి చేతిలో ట్యాబ్స్ ఉంచే కార్యక్రమం మన రాష్ట్రంలో మాత్రమే జరుగుతుందని గర్వంగా చెబుతున్నాను.

చివరకు చదువులను ప్రోత్సహిస్తూ కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాన్ని కూడా తీసుకువచ్చాం.

పిల్లలను మరింత గొప్పగా చదివించే కార్యక్రమం దిశగా అడుగులు వేస్తూ దేశంలో ఎక్కడా జరగని విధంగా, రాష్ట్రంలో ఇంతకు ముందు చూడని విధంగా పూర్తి ఫీజురీయింబర్స్‌మెంట్‌తో హయ్యర్ ఎడ్యుకేషన్‌లో విద్యా దీవెన, వసతి దీవెన తీసుకువచ్చాం.

చదువుకుంటున్న పిల్లల తల్లిదండ్రులకు ఏమాత్రం భారం పడకుండా మెరుగైన చదువులు కరికుళంలో మార్పులు చేస్తూ పిల్లలకు అందుబాటులోకి తీసుకువచ్చిన చరిత్ర ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే జరుగుతుంది.

విదేశీ విద్యా దీవెనలో ఎవరైనా సీటు సంపాదించుకుంటే టాప్%--%50 యూనివర్సిటీల్లోని 21 ఫ్యాకల్టీస్‌లో ప్రపంచంలోని 350 కాలేజీల్లో సీట్లు సంపాదించుకుంటే చాలు రూ.1కోటి 25 లక్షల వరకు మన పిల్లలకు సపోర్టు చేస్తున్న ప్రభుత్వం దేశంలో మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అని తెలియజేస్తున్నా..

ఈ గిరిజన ప్రాంతం తీసుకుంటే.. ఈ ప్రాంతానికి మంచి చేస్తూ మూడు మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయి. నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణం జరుగుతుంది. గిరిజన ప్రాంతానికి గేట్ వేగా నర్సీపట్నం కనిపిస్తోంది. పాడేరులో మరో మెడికల్ కాలేజీ నిర్మాణం, పార్వతీపురంలో మరో మెడికల్ కాలేజీ నిర్మాణంలో ఉంది. ఈ మూడు మెడికల్ కాలేజీలు గిరిజన ప్రాంతంలోని ప్రజలకు మంచి జరిగించేందుకు నిర్మిస్తున్నాం.

ఈరోజు శంకుస్థాపన చేసిన ట్రైబల్ యూనివర్సిటీ నుంచి ముందడుగు వేస్తే కురుపాంలో ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ కూడా నిర్మించబడుతుంది.

ఈ ప్రాంతానికి ఎంత మంచి జరుగుతుందని చెప్పడానికి ఒక చిన్న ఆలోచన చేయండి.. ఈ ప్రాంతానికి అత్యంత సమీపంలో నిర్మిస్తున్న భోగాపురం ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టు కనిపిస్తుంది. అక్కడ నుంచి కాస్త దూరంలో పాడేరులో మెడికల్ కాలేజీ నిర్మాణం కనిపిస్తుంది. పాడేరు నుంచి మరికాస్త దూరం వెళ్తే సాలూరులో ఈరోజు శంకుస్థాపన చేసుకున్నాం. సాలూరు నుంచి మరికాస్త దూరం వెళ్లే కురుపాం ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణం మనకు కనిపిస్తుంది.

ఒక్క గిరిజన ప్రాంతంలో మాత్రమే మూడు మెడికల్ కాలేజీలు, ట్రైబల్ యూనివర్సిటీ, ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ, నాడు%--%నేడుతో మొదలు ప్రాథమిక విద్య నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు మనం తీసుకువస్తున్న ఈ విప్లవాత్మక మార్పులతో గిరిజనుల విద్య సాధికారతకు కనీవిని ఎరుగని అభివృద్ధి బాటలు నాలుగు సంవత్సరాల కాలంలో మీ బిడ్డ ప్రభుత్వం అడుగులు పడుతున్నాయని సగర్వంగా, సవినయంగా తెలియజేస్తున్నాను.

విద్యకు సంబంధించిన అంశాలే కాకుండా మొత్తంగా మనందరి ప్రభుత్వం ఈ 50 నెలల పాలనలో గిరిజనులకు ఏం చేసిందో నాలుగు మాటలు పంచుకుంటాను..

నా ఎస్టీలు అనే పదానికి అర్థం చెబుతూ రాజకీయంగా పదవుల్లో వారికి గతంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వనంతగా గిరిజనులను నా పక్కనే పెట్టుకున్నాను. ఏ నామినేటెడ్, కాంట్రాక్టు ఏది తీసుకున్నా కూడా నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ వర్గాలకు కచ్చితంగా 50 శాతం కేటాయించేలా ఏకంగా చట్టం చేసి మరీ కార్యరూపం చేస్తున్న ప్రభుత్వం మనది.

50 నెలల కాలంలో మొట్టమొదట ఒక గిరిజన చెల్లెమ్మకు, ఆ తరువాత నా గిరిజన అన్నకు కేబినెట్‌లో ఏకంగా డిప్యూటీ స్థానం ఇచ్చి నా పక్కన కూర్చోబెట్టుకున్న పరిస్థితి కూడా ఈ నాలుగేళ్ల మీ బిడ్డ ప్రభుత్వంలోనే.

గత ప్రభుత్వానికి భిన్నంగా అధికారంలోకి వచ్చిన వెంటనే రాజ్యాంగబద్ధమైన ట్రైబల్ అడ్వయిజరీ కమిటీని నియమించిన చరిత్ర కూడా మన ప్రభుత్వంలోనే, మీ బిడ్డ ప్రభుత్వంలోనే.

నా ఎస్టీల కష్టాలు, కన్నీళ్లు తెలిసిన మనిషిగా ఎస్టీలకు మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి ఒక్క హామీని మనసా, వాచా, కర్మణా, త్రిఖర్ణ శుద్ధితో అమలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో, గిరిజన తండాల్లో నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చాం. అక్షరాల జూలై2019 నుంచి ఇప్పటి వరకు 4.58 లక్షల గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇందు కోసం అక్షరాల 410 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని సవినయంగా తెలియజేస్తున్నాను.

గిరిజనులకు ప్రత్యేక జిల్లా, ప్రత్యేక యూనివర్సిటీ, వైద్య, ఇంజినీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. ఆ హామీని నిలబెట్టుకుంటూ గిరిజనులకు ఇప్పటికే ఒక జిల్లా కాదు.. ఏకంగా రెండు జిల్లాలు అల్లూరి సీతారామరాజు జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లాను ఏర్పాటు చేశాం.

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేశాం.

రూ.1000 కోట్లతో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో మెడికల్ కాలేజీ నిర్మిస్తున్నాం.

మన్యం జిల్లా పార్వతీపురంలో మరో మెడికల్ కాలేజీ నిర్మాణం కూడా వేగంగా జరుగుతుంది.

కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణం మన కళ్ల ఎదుటే కనిస్తోంది.

## రాజకీయాలకు స్వస్తి చెబుతానని సీఎంకు చెప్పా...

# కానీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా

- మొదటి పేజి తరువాయి

ఉందని.. ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పారు. ఖమ్మం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. తనకు పదవి అలంకారం, ఆధిపత్యం, అహంకారం కోసం కాదని..ప్రజల కోసమే పదవులన్నారు. తనను గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తారనే ప్రజల ముందుకు వచ్చానన్నారు. తనను తప్పించారని కొందరు శునకానందం పొందుతున్నారు..ఎవర్నీ నిందించబోనని.. ఎన్నికల్లో చూపిస్తానని సవాల్ విసిరారు. అంతకుముందు ఇవాళ ఉదయం హైదరాబాద్ నుంచి నుంచి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం వెళ్లారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావుకు నాయకన్ గూడెం వద్ద ఆయన అనుచరులు భారీగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ జెండాలు లేకుండానే తుమ్మల వందల కార్లు, బైకులతో ర్యాలీ నిర్వహించారు.

**2 వేల కార్లతో ఖమ్మం జిల్లాకు తుమ్మల.. రాజకీయ భవితవ్యంపై నిర్ణయం?**

బీఆర్ఎస్ నుంచి పాలేరు అసెంబ్లీ టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ రోజు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం బయల్దేరే ముందు తన అనుచరులను చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. తర్వాత తన అనుచరులతో కలిసి 2 వేల కార్లతో కూడిన భారీ కాన్వాయ్‌తో ఆయన వెళ్లారు. నాయకన్ గూడెం దగ్గర తమ నేతకు అనుచరులు ఘన స్వాగతం పలికారు. ఇందుకోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున తరలివచ్చారు. ఎక్కడా బీఆర్ఎస్, కేసీఆర్ జెండాలు లేకుండా, కేవలం తుమ్మల ఫొటోలు, ఫ్లెక్సీలనే పెట్టారు. నాయకన్ గూడెం నుంచి ఖమ్మం వరకు ర్యాలీ చేపట్టారు.

మరోవైపు కాంగ్రెస్ నుంచి ఇప్పటికే తుమ్మల నాగేశ్వరరావుకు ఆహ్వానం అందింది. దీంతో ఆయన ఆ పార్టీలోకి వెళ్తారా? లేక ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. తన అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# కవితకు టికెటిస్తే రాష్ట్రంలోని 33 శాతం మహిళలకు ఇచ్చినట్లే.. బండి సంజయ్ వ్యంగ్యం

**మహిళా బిల్లు కోసం కవిత చేసిన దీక్షపై బీజేపీ నేత సెటైర్లు**

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 25 సీట్లకే పరిమితమని వ్యాఖ్య**

**బీజేపీలో చేరేందుకు చాలామంది బీఆర్ఎస్ నేతలు రెడీగా ఉన్నారని వెల్లడి**

మహిళా రిజర్వేషన్ల గురించి ఢిల్లీలో దీక్ష చేసిన ఎమ్మెల్సీ కవిత.. రాష్ట్రంలో మాత్రం మౌనాన్ని ఆశ్రయించడంపై బీజేపీ తెలంగాణ మాజీ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ మండిపడ్డారు. తెలంగాణలో కవితకు టికెటిస్తే రాష్ట్రంలోని 33 శాతం మహిళలకు టికెట్ ఇచ్చినట్లేనని ఎద్దేవా చేశారు.



మహిళా బిల్లుపై ఎమ్మెల్సీ కవితకు చిత్తశుద్ధి లేదని పరోక్షంగా విమర్శించారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ ఇప్పటికే పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో 115 మంది అభ్యర్థుల పేర్లు ఉండగా.. అందులో సగం మందికి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ బీఫామ్ ఇవ్వరని బండి సంజయ్ చెప్పారు. పార్టీ కేడర్ ను కాపాడుకునే ఉద్దేశంతో విడుదల చేసిన జాబితా మాత్రమేనని స్పష్టం చేశారు.త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే నిర్వహించిన పలు సర్వేలలో బీఆర్ఎస్ కేవలం 25 సీట్లకే పరిమితం అవుతుందని తేలిందన్నారు. దీంతో పార్టీ కేడర్ ను, నేతలను కాపాడుకోవడానికి కేసీఆర్ గిమ్మిక్కులు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల్లో చాలామంది బీజేపీలో చేరడానికి రెడీగా ఉన్నారని సంజయ్ తెలిపారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందడి..

# కాంగ్రెస్ టికెట్ కోసం భారీగా దరఖాస్తులు!

హైదరాబాద్ :తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహుల నుంచి కాంగ్రెస్ పార్టీ దరఖాస్తులు తీసుకుం టున్న విషయం తెలిసిందే. అప్లికేషన్లకు ఈ రోజు చివరి రోజు కావడం తో భారీగా ఆశావహులు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు పోటెత్తారు. నిన్నటివరకు 700 పైచిలుకు దరఖాస్తులు రాగా, ఈరోజు వచ్చే అప్లికేషన్లతో కలిపి వెయ్యికి చేరే అవకాశం కనిపిస్తోంది. కొన్ని నియో జకవర్గాల్లో 10 నుంచి 15 దాకా అప్లికేషన్లు వచ్చాయి. మరోవైపు ఒక్కో నేత ఒకటి కంటే ఎక్కువ స్థానాలకు దరఖాస్తు చేసుకుంటు న్నారు. ఓకే కుటుంబ నుంచి వేర్వేరుగా దరఖాస్తు చేస్తున్నారు. నాగా ర్జున సాగర్ టికెట్ కోసం కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి కొడుకులు రఘువీర్ రెడ్డి, జైవీర్ రెడ్డి దరఖాస్తు చేశారు. మిర్యాలగూడ టికెట్ కోసం రఘువీర్ రెడ్డి అప్లికేషన్ దాఖలు చేశారు. కరీంనగర్ నియో జకవర్గానికి సీఎం కేసీఆర్ సోదరుడు రంగారావు కుమార్తె రమ్యారావు, ఆమె కుమారుడు రితేశ్ రావు దరఖాస్తు పెట్టుకున్నారు. హైదరాబా ద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అంజన్ కుమార్ యాదవ్, ఆయన కొడుకు అనిల్ కుమార్ యాదవ్ అప్లై చేశారు.

# బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకు రావాలి

- మొదటి పేజి తరువాయి

పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి అందరూ సైనికుల్లా కష్టపడి పని చేయాలన్నారు.

# అల్లుడిపైనే కాదు... అవసరమైతే కొడుకుపైనా పోటీ చేస్తా:

**పదేళ్లు బీఆర్ఎస్‌కు అవకాశమిచ్చారు.. ఈసారి సోనియాకు ఓటేయాలని విజ్ఞప్తి**

**దరఖాస్తు చేసుకోవాలని తనకు ఢిల్లీ నుండి ఫోన్ వచ్చిందని వెల్లడి**

**తన అల్లుడు బీఆర్ఎస్ నుండి బరిలోకి దిగినా తాను కాంగ్రెస్ నుండి పోటీ చేస్తానన్న సర్వే**

**చాలా రోజుల తర్వాత గాంధీ భవన్ రావడంపై క్లారిటీ**



రానున్న ఎన్నికల్లో తాను కంటోన్మెంట్ నుండి కాంగ్రెస్ తరఫున పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నానని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. చాలా రోజుల తర్వాత శుక్రవారం ఆయన గాంధీ భవన్‌కు వచ్చారు. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసేందుకు ఆయన దరఖాస్తు చేసుకున్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ...

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని, ఆ తల్లికి ఈసారి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్ళు బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశమివ్వాలన్నారు. తాను లోక్ సభకు పోటీ చేద్దామని భావించానని, కానీ ఢిల్లీ నుండి దరఖాస్తు చేయాలని తనకు ఫోన్ వచ్చిందన్నారు. అందుకే వచ్చి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తనను పార్టీ నుండి సస్పెండ్ చేశారని తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా చర్యలు ఉంటాయా? అని ప్రశ్నించారు. సోనియా తల్లివంటివారని, అలాంటి తల్లిని విడిచి ఎలా వెళ్తానన్నారు. తన అల్లుడు బీఆర్ఎస్ నుండి పోటీ చేసినా తాను మాత్రం కాంగ్రెస్ నుండి బరిలోకి దిగుతానని చెప్పారు. అవసరమైతే పార్టీ కోసం కొడుకుపై కూడా పోటీ చేస్తానన్నారు.

కాగా, చాలా రోజుల తర్వాత గాంధీ భవన్‌కు రావడంపై ఆయన స్పందిస్తూ... తనను సస్పెండ్ చేసిన వాళ్లను తీసేసే వరకు గాంధీ భవన్‌కు రానని, గతంలో చెప్పానని, ఇప్పుడు వాళ్లు లేరు కాబట్టి తాను వచ్చానని స్పష్టతనిచ్చారు.కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీలో దరఖాస్తుల గడువు నేటితో ముగియనుంది. ఈరోజు చివరి రోజు కావడంతో చాలామంది ఆశావహులు గాంధీభవన్‌కు వచ్చారు. ఇప్పటి వరకు 800కు పైగా దరఖాస్తులు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ స్థానాలలో కూడా దరఖాస్తు చేస్తున్నారు. 2004, 2009లో నిజామాబాద్ లోక్ సభ నుండి గెలిచిన మధుయాష్కీ ఈసారి ఎల్బీ నగర్ అసెంబ్లీ స్థానం నుండి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. ఇక్కడి నుండి ఆయన దరఖాస్తు చేశారు. హుజూరాబాద్ నుండి బల్మూరి వెంకట్, కంటోన్మెంట్ నుండి సర్వే సత్యనారాయణ, మధిర నుండి మల్లు భట్టి విక్రమార్క దరఖాస్తు చేసుకున్నారు.

## ఇండియా కూటమి బీజేపీకి

# ప్రత్యామ్నాయం కానే కాదు

- మొదటి పేజి తరువాయి

మూడో ప్రత్యామ్నాయం అవసరమని అభిప్రాయపడ్డారు. ఇండియా కూటమిని ఓ పెద్ద మనుషుల క్లబ్ అని ఒవైసీ అభివర్ణించారు.

"ఇండియా కూటమి ఓ ప్రత్యామ్నాయం అని నేను అనుకోవడంలేదు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలిస్తే, బీజేపీ ఓ 18 ఏళ్లు పాలించింది. ఇప్పుడు ఈ రెండు పార్టీల ప్రమేయం లేని మూడో ప్రత్యామ్నాయం దేశానికి కావాలి. మన యుద్ధం మనమే చేయాలి" అని ఒవైసీ పిలుపునిచ్చారు.

# స్ట్రాంగ్ లీడర్ కావాలా? రాంగ్ లీడర్ కావాలా?

- మొదటి పేజి తరువాయి

ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారన్నారు. రాష్ట్రానికి పేపర్ లీడర్ కావాలా? ప్రాపర్ లీడర్ కావాలా? ప్రజలు ఆలోచించాలన్నారు.

తెలంగాణ ఫార్మా హబ్‌నే కాకుండా నేడు హెల్త్ హబ్, ఐటీ హబ్‌గా ఎదిగిందన్నారు. తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్ అయిందన్నారు. వైద్యుల ఉత్పత్తిలో కూడా తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2014లో 30 శాతం డెలివరీలు జరిగితే ఈ రోజు 72.8 శాతానికి పెరిగాయన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
26 ఆగస్టు 2023
www.subhatelangana.in


# ఆగష్టు 28 న విద్యుత్ అమరవీరుల 23 వర్ధంతి సందర్భంగా -

- కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విద్యుత్ సంస్కరణల చట్టాన్ని వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సదస్సు.




**శుభ తెలంగాణ :** 2000 సంవత్సరం లో విద్యుత్ సంస్కరణలు, అధిక చార్జీలకు వ్యతిరేకంగా వామపక్ష కమ్యూనిస్టు పార్టీ ల ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమం సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆగష్టు 28 తరలివచ్చిన ప్రజలపై నాటి చంద్రబాబు ప్రభుత్వం కర్కశంగా సాగించిన నిర్బంధం కాల్పుల్లో 3 రు మరణించి


ఈ ఆగష్టు 28 కి 23 సంవత్సరాలు అవుతున్నా సందర్భంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు వ్యతిరేకంగా బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉదయం 10 గం ల నుంచి మధ్యాహ్నం 1 గం వరకు సదస్సు జరుపాలని

ది:- 25-8-2023 తేదీన ఓంకార్ భవన్ హైదరాబాదు లో యస్ యు సి ఐ (సి) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సి. హెచ్. మురహరి గారి అధ్యక్షతన జరిగిన వామపక్ష పార్టీల సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం లను యంసిపిఐ(యు), యస్ యు సి ఐ(సి) , ఆర్ యస్ పి, సిపిఐ ( యం యల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (యం యల్), ఫార్వర్డ్ బ్లాక్, సిపిఐ ( యం యల్) లిబరేషన్, పార్టీలు సమిష్టిగా ఈ సదస్సు జరుపాలని నిర్ణయం చేసినట్లు సమావేశం అనంతరం యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, యస్ యు సి ఐ(సి) రాష్ట్ర కార్యదర్శి సిహచ్ మురహరి, ఆర్ యస్ పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# ఉద్యమకారులను చిన్నచూపు చూస్తే సహించేది లేదు

- ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టఫర్
- సారు ఉద్యమకారులు యాధి లేరా..?





వలిగొండ ఆగస్టు 25 శుభ తెలంగాణ:తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తే ఉపేక్షించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల. ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. శు క్రవారం. స్థానిక జిల్లా. కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమంలో 14 సంవత్సరాలు నిరంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను 9 సంవత్సరాలుగా కనుమరుగు చేయడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర పాలకుల అవినీతి కోరల్లో నుండి తెలంగాణ ప్రాంతాన్ని రక్షించాలని నీళ్లు నిధులు నియమకాలు అంటూ సాగిన ఆత్మగౌరవ పోరాటంలో పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించే వరకు నిస్వార్ధంగా, నిజాయితీగా నిబద్ధతగా పనిచేసిన ఉద్యమకారుల త్యాగాలను పక్కనపెట్టి తెచ్చిన తెలంగాణ "ఈనకాచి నక్కల పాలైన చందంగా"ఉందని వారన్నారు. తెలంగాణలో అధికారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమకారుల సంక్షేమాన్ని తుంగలో తొక్కి మేము ఎక్కిందే గుర్రం ఏలింది రాజ్యం అనే విధంగా పరిపాలన కొనసాగిస్తూ ఉద్యమకారుల కుటుంబాలకు ఉద్యమకారులకు తీరని అన్యాయం చేశారని ఆయన తెలిపారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ ఉద్యమకారుల గుర్తించి ప్రతి ఉద్యమకారుడికి తెలంగాణ సమరయోధుల పెన్షన్ 15 వేల నుంచి 25 వేల వరకు ఇవ్వాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ఏర్పరిచి ప్రతి కుటుంబానికి 10 లక్షల ఉద్యమ బందును ప్రకటించాలని ఉద్యమకారుల కుటుంబంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాన్ని కల్పించాలని ఉద్యమకారులకు హెల్త్ కార్డులు రైల్వే పాస్ బస్ పాసులను ,400 గజాల ఇంటి స్థలాన్నికూడా జారీ చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె చాంద్ సంగిశెట్టి జనార్ధన్ ,శ్రీనివాస్ ,రమేష్.కళ్యాణి ఉమా, రాజు యాదగిరి నరసింహ తదితరులు పాల్గొన్నారు



**శుభ తెలంగాణ:**సూర్య :మహబూబాబాద్ కేసముద్రం మండలం కాట్రపల్లి, కల్వల గ్రామాల నుండి వివిధ రాజకీయపార్టీలకు రాజీనామా చేసి మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు..

# చంద్రాయన్ -3 విజయవంతం కావడం దేశం గర్వించదగ్గ విషయం....

తెలంగాణ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ నర్రి స్వామి కురుమ..





**తెలంగాణ హైకోర్టు, ఆగస్టు 25,(శుభ తెలంగాణ)** చంద్రాయన్ -3 విజయవంతం కావడం చాలా గర్వించదగ్గ విషయం తెలంగాణ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ నర్రి స్వామి కురుమ తెలంగాణలోని అత్యున్నత న్యాయస్థానం అయిన తెలంగాణ అడ్వకేట్ బార్ అసోసియేషన్ హాల్ ఆవరణలో తెలంగాణ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణ్ రావు మాజీ జనరల్ సెక్రెటరీ జనార్దన్ గౌడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి చంద్రయన్-3 విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అడ్వకేట్ జనరల్ విచ్చేసి కేక్ కట్ చేయడం మరియు స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగినటువంటి గొప్ప విషయం ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 నీ విజయవంతంగా పూర్తిచేయడం అద్వకేట్ లతా గర్వించదగ్గ విషయం అన్నారు భారతదేశానికి గర్వకారణం అని తెలియజేశారు అనంతరం న్యాయవాదులంతా హైకోర్టు లోని ఆరవ గేటు వద్ద జాతీయ జెండాలని చేతభూని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలోని అత్యున్నత న్యాయస్థానం అయిన హైకోర్టు ఆవరణలో చంద్రాయన్ -3 విజయవంతమైన సందర్భంగా అద్వకేట్ సోదరులందరితో కలిసి విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడం చాలా సంతోషకరం భారతదేశం సాంకేతికతలో శాస్త్రీయపరంగా ప్రపంచ దేశాలకు తలామానికంగా నిలవడం చాలా సంతోషకరమన్నారు చంద్రయాన్-3 విజయవంతం కావడం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు అద్వకేట్ లందరూ అద్వకేట్ సోదరులంతా జాతీయ జెండాని ధరించి ర్యాలీలో పాల్గొనడం చాలా సంతోషకరం ఈ గొప్ప విజయాన్ని అందించిన ఇస్రో శాస్త్రవేత్తలకు తెలంగాణ రాష్ట్రంలోని,భారతదేశంలోని ప్రతి పౌరుడు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఇస్రో శాస్త్రవేత్తలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ కటికం శారద,సీనియర్ న్యాయవాదులు ముంతాజ్ పాషా,రామారావు,శ్రీకాంత్,రాజేందర్, విజయభాస్కర్,మల్లేష్ యాదవ్ అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

**ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి...**



**మల్లాపూర్, ఆగస్టు 25,(శుభ తెలంగాణ)**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా అని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ వార్డ్ కార్యాలయం లో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు ఉద్దేశించి ప్రసంగించారు. మీకు అందరికీ అందుబాటులో వుంటా అని అందరినీ కలుపుకొని వెళ్తా అని ఏలాంటి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అందరూ నా కుటుంబ సభ్యులే అని అన్నారు. ఎన్నికల్లో తమ బిడ్డగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాటూర్ల భాస్కర్,బీఆర్ఎస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వాసు దేవ గౌడ్,కుంటి కృష్ణ, పాండు, దయాకర్,హమాలీ శ్రీను, సతీశ్, పీరు నాయక్, నరేశ్,అంజి, యాది, మల్లేశ్,కర్ణ, సనాల రవి తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా గుట్టలు గుట్టలుగా చెత్త



- అర్ధరాత్రి పదుల సంఖ్యల తిప్పర్లలోని చెత్తను అక్రమంగా పారవేసిన వైనం
- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు
- ఇదే దుర్వాసనలో ప్రభుత్వ కలాశాల, మోడల్ స్కూల్,రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థులు
- ఆగ్రహంలో పరిసర ప్రాంత ప్రజలు

**శుభ తెలంగాణ:**పుల్కల్ మండలం పరిధిలోని ముద్దాయిపేట్ చౌరస్తా వద్ద ప్రభుత్వానికి సంబంధించిన భూమి లో గత కొన్ని రోజులుగా అర్ధరాత్రి సమయాల్లో వ్యర్థాలను పారపోస్తునారు. గురువారం రాత్రి సమయంలో 15 టిప్పర్ల వ్యర్థలను గుట్టుచప్పుడు కాకుండా అన్లోడ్ చేసి వెళ్తుండగా పరిసర ప్రజలు గమనించి విచారించగా సంగారెడ్డి మున్సిపాలిటీకి సంబంధించిన వాహనాలని వారు తెలిపారు. స్థానిక పోలీసులకు గ్రామస్తులు సమాచారం అందించారు. చుట్టుపక్కల ఉన్న రైతన్నలు వ్యవసాయానికి పనులు చేసుకోవడానికి జంకుతున్నారు. అలాగే వ్యర్థాలను అన్లోడ్ చేసిన ప్రదేశానికి కూత వేటు దూరంలో మోడల్ స్కూల్ ,ప్రభుత్వ కళాశాల,గురుకుల పాఠశాల, పలు హాస్టల్ లు ఉన్నాయి. విష జ్వరాలు వస్తాయని విద్యార్థులు భయాందోళనలో ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి స్వచ్ఛమైన వాతావరణాన్ని కలుషితం చేయకుండా ఆపాలని పరిసర బస్వాపుర్, ముద్దైపెట్, పెద్దరెడ్డి పెట్ , పుల్కల్ గ్రామవాసులు కోరుతున్నారు.

# పిట్లం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత..



**శుభ తెలంగాణ:**కామారెడ్డి జిల్లా పిట్లం మండల తాహసిల్దార్ రామ్మోహన్ రావు కు వినతిపత్రం అంగన్వాడీ టీచర్లు సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లను బిఎల్ఓ డ్యూటీ రద్దు చేయాలని అనేక పనులు ఆన్లైన్లో ఒక మూడు రకాలు చేయాలి రికార్డ్ బుక్స్ రాయాలి పిల్లలకు బాలింతలకు ఆరోగ్య లక్ష్మి ఏ చిన్న తప్పు జరిగిన టీచర్ సస్పెండ్ చేయాలని గ్రామంలో ఉన్న వాళ్ళందరూ గొడవ చేస్తారు అందుకోసం దయచేసి బిఎల్ఓ డ్యూటీలు రద్దుచేసి అంగన్వాడి టీచర్లకు సహకరించాలని తాహసిల్దార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె రవీందర్, ప్రాజెక్టు కార్యదర్శి కే రాధ, అనురాధ ,రాజమణి, అపర్ణ, సుజాత, జగదీశ్వరి ,సావిత్రి, సవిత, తదితరులు పాల్గొన్నారు.

# మరియాపురం గ్రామంలో పర్యటన



**శుభ తెలంగాణ:**గీసుగొండ మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామమైన మరియాపురాన్ని కేంద్ర మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్ ట్రైని అధికారుల బృందం సందర్శించారు. డంపింగ్ యార్డులో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తయారు చేస్తున్న వర్మీ కంపోస్టును పరిశీలించారు. అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన పనుల గురించి గ్రామ సర్పంచ్. పంచాయితీ కార్యదర్శి వివరించారు

# ఒకేసారి దళిత బంద్ అందరికీ ఇవ్వాలి... ఆ నలుగురేనా దళితులు మరి మేము ఎవరిమీ



**శుభ తెలంగాణ:**మండల పరిధిలోని కుసంగి గ్రామానికి చెందిన దళితులందరూ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ మాకు సంఘ గ్రామానికి చెందిన 130 మంది దళితులు ఉన్నారు వారిలో అందరికీ దళిత బంధు అందించాలని వినతి పత్రంలో లిఖితపూర్వకంగా రాసి ఎంపీడీవో కార్యాలయంలో ఆ పత్రాన్ని అందజేశారు గ్రామంలో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారు స్వంత ఇల్లు సొంత భూమి లేని వారు చాలామంది ఉన్నారు వారందరిని వదిలేసి అన్ని సౌకర్యాలు ఉన్నటువంటి కొందరికి దళిత బంధు సాంక్షన్ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు మంచి ఉన్న వారి మధ్యలో స్విచ్ పెట్టడం ఎంతవరకు న్యాయమని ఉన్నారు అభివృద్ధిలో మా ఎస్సీ కాలనీ అంతంత మాత్రమే ఉండగా అభివృద్ధి లేకపోవడంతో పాటు దళిత బంధు కూడా ఆ కొందరికి ఇస్తా మరి మేము ఎవరిమీ అని కొందరు ప్రశ్నించారు ఇస్తే దళిత బంధు 130 కుటుంబాలకు తప్పనిసరిగా ఇవ్వాలి లేదంటే మా గ్రామానికి దళిత బంధం వద్దు అని అన్నారు ఈ క్రమంలో కుసంగి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు రామగల్ల అంజయ్య బాలుసాయిని దుర్గయ్య బాయ్ కాడి బాలయ్య రామగల శివయ్య కర్రోల్ల మల్లయ్య పీరని మల్లయ్య కర్రోల అర్జున్ మరియు తదితరులు పాల్గొన్నారు

# జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ ( గార్డ్స్) ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవ వార్షికోత్సవాలు



**శుభ తెలంగాణ :చిలకలూరిపేట ఆగస్టు 25 :** మండల కేంద్రమైన నాదెండ్ల లోని సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్ లో శుక్రవారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ ( గార్డ్స్) ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవం వారోత్సవాలలో భాగంగా 3వ రోజు కార్యక్రమం జరిగింది సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు అధ్యక్షత వహించగా తెలుగు భాష రాష్ట్ర విశిష్ట పురస్కార గ్రహీత దార్ల బుజ్జిబాబు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు మధురమైన తెలుగు భాషను పరిరక్షించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు ప్రతిరోజు పాఠశాల లేదా హాస్టల్ గ్రంథాలయంలో గంట పాటు తెలుగులో ఉన్న కథలపుస్తకాలు చదవాలన్నారు ఇందులో భాగంగా 50 మంది విద్యార్థులకు కథలు పుస్తకాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ సలహాదారులు మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు సభ్యులు షేక్ బాజీ హాస్టల్ వెల్ఫేర్ అధికారి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# ఇల్లందు అసెంబ్లీ బరిలోకి నేను సైతం అంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**గాంధీభవన్ లో టిపిసిసి కార్యదర్శి అల్లం భాస్కర్ మోకాళ్ళ శ్రీనివాసరావు . టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు.అను నేను ఇల్లందు**



**టేకులపల్లి ఆగస్టు 25 శుభ తెలంగాణ :** ఇల్లందు అసెంబ్లీ (ఎస్టి) నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ ధరఖాస్తు చేస్తున్న మోకాళ్ళ శ్రీనివాసరావు తండ్రి పాపయ్య. బి ఈ(ఈ సి ఈ), బి ఎస్ సి. బిఈడి ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా . ఏపీఎస్ కోయాగూడెం పనిచేయుచునాను.ఉపాధ్యాయుడుగా ఏజెన్సీ ప్రాంతాల్లో గత 22 సంవత్సరాల 9నెలలుగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్నాను.

మా నాన్న కాంగ్రెస్ పార్టీ విదేయుడుగా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా 1965 నుండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. క్రీ. శే. గొనెల వెంకట నారాయణ దివంగత నేత కాంగ్రెస్ పార్టీ ఉద్దండుడు. క్రీ. శే. పూనెం రామచంద్రయ్య, మాజీ ఎమ్మెల్యే,. జెడ్ పి చైర్మన్, ఖమ్మం జిల్లా మరియు క్రీ. శే. లక్కినేని వెంకటేశ్వరరావు మొదలైన ముఖ్యనాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభివృధికి ఈ ఏజెన్సీ ప్రాంతంలో పార్టీ బలోపేతంకు ఎనలేని కృషి చేచియునారు. ముఖ్యంగా 1970 నుండి 2009 వరకు ఈ ప్రాంతం లో సిపిఐ (ఎం ఎల్) పార్టీ పైల వాసుదేవరెడ్డి మరియు చంద్రా పుల్లారెడ్డి వర్గాలుగా విడిపోయి ఇల్లందు ఏజెన్సీ ప్రాంతంలో 1978 నుండి సంమంతార ప్రభుత్వం ను భస్కన్న, ఆ తరువాత శంకరన్నఇల్లందు పాలన చేస్తున్న సమయంలో మా నాన్న గారు వారిని ఎదిరించి, వారు ఎన్ని నిర్భందలు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పార్టీనీ బతికించిన వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజలకు తెలుసు వారు పరమావదించిన (1999, ఆగస్ట్ 10) తరువాత నేను మా నాన్న గారి స్ఫ్రుర్తితో 1999 నుండి విదేయుడిగా ఉంటూ 1997 లో బి ఈ (ఈ సి ఈ), వాసవి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్, హైదరాబద్ నుండి పట్టభద్రుని అయినను. నేను 1993 విద్యార్థి దశ నుండి ఆదివాసీ సమస్యలపై, ఆదివాసీ హక్కుల సాధనకై కృషి చేయడం జరిగింది. 1. 1996లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుంబెబ్బ) వ్యవస్థాపనలో నేను ఒకరిని. 2. 1996బి1998 వరకు రాష్ట కోకన్వీనర్ పనిచేసి యున్నను. 3. 1996బి1998వరకు ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పనిచేచియున్నను. 4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మద్యవిమోచన పోరాట కమిటీ జిల్లా సభ్యునిగా పనిచెచియున్నను. 5. 2013బి2016 వరకు పనిచేసియున్నను. 6. 2016బి2020 వరకు %ూుఖీ% రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పనిచెచ్చియున్నను. 7. 2002బి2008 వరకు ఆదివాసీ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర జెనరల్ సెక్రటరీ గా పనిచేసియున్నను. 8. ప్రస్తుతం 2020నేటి వరకు టీఎస్ ఏటీఎం రాష్ట్ర అధ్యక్షులు గా పనిచేయుచున్నాను. 2020 కరోనా సమయం లో కూరగాయలు,పండ్లు బియ్యం మరియు నిత్యావసరాల సరకులు పేద ప్రజలకు అందించడం జరిగింది. అలాగే ఆదివాసీ హెల్ప్ లైన్ ద్వారా పేద విద్యార్ధులకు, అనార్యోకారణాలతో ఉన్నా వారికి ఆర్దికంగా సహాయ%శీ% చేయడం జరిగింది. కావున నీతిగా,నిజాయితీగా పనిచేచే నాకు పార్టీకి టికెట్ అవకాశం కల్పించాలి

# కొంపల్లి మున్సిపాలిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన షేక్ ఇబ్రహీం.

**శుభ తెలంగాణ :**
టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు టి.పి.సి.సి. మైనారిటీ సెల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్లా సొహైల్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులుగాఎన్నికైన షేక్ ఇబ్రహీంని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి.పి.సి.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి.నియామక పత్రాన్ని మున్సిపాలిటీ అధ్యక్షుడు భైరి ప్రశాంత్ గౌడ్ అధ్వర్యంలో అందజేశారు.
ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు భైరి ప్రశాంత్ గౌడ్,కౌన్సిలర్ శివకుమార్ గౌడ్,బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, జిల్లా ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్ ముదిరాజ్,జయభేరి గోపాల్ రెడ్డి,షేక్ రహీమ్,శ్రీనివాస్,పాల్,నరేందర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మామిడి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో నారా లోకేష్.



**శుభ తెలంగాణ : పల్నాడు జిల్లా ఆగస్టు 25:**

- మామిడి రైతుల పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. బంగినపల్లి మామిడి కిలో కి రూపాయి వచ్చిన దుస్థితి చూశాం. జగన్ పాలన లో మామిడి రైతులు పూర్తిగా కుప్పకూలిపోయాం.
- మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి.
- మార్కెటింగ్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నాం. నూజివీడు, మైలవరం, తిరువూరు రైతులకి ఉపయోగపడేలా మార్కెట్ కావాలి.
- పొగాకు బోర్డు లా మామిడి కి కూడా బోర్డు పెడితే రైతులకి లాభం వస్తుంది.
- గ్రామం యూనిట్ గా ఇన్స్యూరెన్స్ కల్పించాలి.
- టిడిపి హయాంలో మామిడి రైతులకు డ్రిప్, ఫ్రూట్ కవర్, ఇతర పనిముట్లు సబ్సిడీ లో ఇచ్చారు. జగన్ ప్రభుత్వం ఎటువంటి సాయం అందడం లేదు.
- జగన్ పాలనలో గిట్టుబాటు లేక రోడ్డు మీద పారబోసుకున్న రోజులు ఉన్నాయి.
- జగన్ పాలనలో పురుగుల మందులు, ఎరువుల ఖర్చులు ఎక్కువ అయ్యాయి.
- మామిడి పంట ను ఉపాధి హామీ పథకం తో అనుసంధానం చేస్తే మేలు జరుగుతుంది.
- మామిడి పంట కు జబ్బు రాకుండా
- టిడిపి హయాంలో ఇంటిగ్రేటెడ్ పెస్ట్ కంట్రోల్ ఏర్పాటు చేశారు. జగన్ పాలన లో ఎటువంటి సాయం లేక తీవ్రంగా నష్టపోతున్నాం.
- పల్ప్, డ్రై మామిడి, పౌడర్ ఉత్పత్తి చేసే యూనిట్లు పెడితే మామిడి రైతుకి మేలు జరుగుతుంది.
- జగన్ పాలనలో నకిలీ పురుగుల మందుల వలన 10 సార్లు కొట్టాల్సిన పరిస్థితి వచ్చింది. నాణ్యమైన విత్తనం, పురుగుల మందులు, ఎరువుల ఇవ్వాలి.
- జగన్ పాలనలో మామిడి పెట్టుబడి విపరీతంగా పెరిగిపోయింది. కొమ్మ కత్తిరింపు కి కూడా సాయం అందడం లేదు. డ్రిప్, మొక్కల సబ్సిడీ లేదు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల రేట్లు విపరీతంగా పెంచేశారు.
- నూజివీడు మామిడి రైతులు

**లోకేష్ మాట్లాడుతూ**

- నూజివీడు మామిడి ప్రపంచం మొత్తం ఫ్యామస్.
- మామిడి గిట్టుబాటు కాక రైతులు అంతా పామ్ ఆయిల్ వేసారు.
- కరోనా కంటే జగనోరా వైరస్ ప్రమాదకరం.
- రైతు భరోసా 12,500 ఇస్తానని కేవలం 7,500 ఇచ్చి మోసం చేసాడు జగన్. ఒక్కో రైతు కి జగన్ చేసిన మోసం రూ. 25వేలు.
- చింతలపూడి ప్రాజెక్ట్ పూర్తి చేస్తానని జగన్ మోసం చేసాడు.
- ఇన్పుట్ సబ్సిడీ లేదు, పంట నష్ట పరిహారం ఇవ్వలేదు.
- నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.
- రైతుల ఆత్మహత్యల్లో ఏపి దేశంలోనే నంబర్ 3 గా ఉంది.
- కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపి దేశంలోనే నంబర్ 2 గా ఉంది.
- పైగా రైతుల మోటార్లు మీటర్లు పెడుతున్నాడు సైకో సిఎం ఆలోచిస్తున్నాడు.
- రాష్ట్రంలో అధునాతన మామిడి రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి కొత్త మామిడి రకాలు అభివృద్ధి చేస్తాం.
- ఇతర దేశాలకు కావాల్సిన రకాలు కూడా ఇక్కడ పెంచే అవకాశాలు ఉన్నాయి.
- టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పల్పింగ్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం.
- నూజివీడు ప్రాంతంలో ఉన్న రీసెర్చ్ సెంటర్ ని బలోపేతం చేస్తాం.
- మామిడి రైతులు దళారుల చేతిలో నష్టపోతున్నారు.
- మామిడి అమ్మకానికి మార్కెట్ లింక్ చేస్తాం. పెద్ద సంస్థల తో డైరెక్ట్ గా ఒప్పందం చేసుకొని రైతుకి లబ్ధి జరిగేలా చూస్తాం.
- మామిడి పంట కి మెరుగైన ఇన్స్యూరెన్స్ పథకం అమలు చేయాల్సిన అవసరం ఉంది.
- పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న మంచి విధానాలు అధ్యయనం చేసి ఇక్కడ కూడా మామిడి పంటకు కి భీమా అమలు చేస్తాం.
- నూజివీడు, తిరువూరు, మైలవరం మామిడి రైతులకి లాభం వచ్చేలా స్థానికంగా మార్కెట్, కోల్డ్ స్టోరేజ్, రైపినింగ్ ఛాంబర్స్ ఏర్పాటు చేస్తాం.
- జగన్ పాలనలో డ్రిప్ ఇరిగేషన్ ని నాశనం చేశాడు.
- టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రిప్ ఇరిగేషన్ అందిస్తాం. రైతు రథాలు, సూక్ష్మ పోషకాలు, ఇతర పనిముట్లు సబ్సిడీ లో అందజేస్తాం.
- మామిడి పంట ను ఉపాధి హామీ పథకం తో మొదటి మూడేళ్లు అనుసంధానం చేసే అవకాశం ఉంది. అది ఖచ్చితంగా చేస్తాం.
- టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ని మొదటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తాం.
- చంద్రబాబు గారికి పోలవరం రేంజ్...జగన్ ది మురికి కాలువ రేంజ్.
- కేంద్ర ప్రభుత్వాలు చేపట్టిన ఏ జాతీయ ప్రాజెక్టు తొందరగా పూర్తి కాలేదు అందుకే పోలవరం బాధ్యత చంద్రబాబు గారు తీసుకొని 72 శాతం పూర్తి చేశారు.
- జగన్ వచ్చి పోలవరాన్ని నాశనం చేశాడు.
- పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది అంటే ఒక మంత్రి బుల్లెట్ దిగిందా అంటాడు. ఇంకో మంత్రి అరగంట అంటాడు.
- పట్టిసీమ ను జగన్ దండగ అన్నాడు. ఇప్పుడు అదే జగన్ కి దిక్కైంది.
- మామిడి బోర్డు ఏర్పాటు పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.
- టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కఠినమైన చట్టం తీసుకొస్తాం. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మే కంపెనీల పై చర్యలు తీసుకుంటాం.
- మామిడి ఉత్పత్తుల ఎక్స్ పోర్ట్ కోసం అవసరమైన డ్రైయర్లు సబ్సిడీ లో అందిస్తాం.
- జగన్ పాలనలో వ్యవసాయ శాఖ, మంత్రి ఉన్నారా అనే అనుమానం వస్తుంది. రైతులు ఇబ్బందుల్లో ఉంటే జగన్ ప్యాలస్ లో పడుకున్నాడు.
- జగన్ బటన్ కి పవర్ పోయింది. అందుకే బటన్ నొక్కినా డబ్బులు పడటం లేదు.
- జగన్ పాలనలో క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, ఆక్వా హాలిడే చూస్తున్నాం.
- జ్యూస్ ఫ్యాక్టరీ కి కావాల్సిన మామిడి రకాలు వేరు. వాటిని పెంచడం ద్వారా ఫ్యాక్టరీలు ఏర్పాటు చెయ్యడానికి అవకాశం ఉంటుంది.
- జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు కి కృషి చేస్తాం.
- ముద్రబోయిన వెంకటేశ్వర రావు
- జాతీయ స్థాయిలో నూజివీడు మామిడి కి ప్రత్యేక గుర్తింపు ఉంది.
- ఈ మధ్య కాలంలో మామిడి రైతుల కష్టాలు వర్ణనాతీతం.
- జగన్ పాలనలో మామిడి రైతులకి ఎటువంటి సాయం అందడం లేదు.
- టిడిపి హయాంలో మొక్క, డ్రిప్, ఇన్పుట్ సబ్సిడీ అందించాం.
- మామిడి రైతులు అప్పులపాలై బి ఇచ్చే ఇబ్బందులు పడుతున్నారు.
- టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మామిడి రైతుల కష్టాలు తీరుస్తాం.

# యువగళం పాదయాత్రపై రాళ్లు విసరడం వైసీపీ పిరికిపంద చర్య - తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే.....

● పాదయాత్రపై రాళ్లు విసిరిన వైసీపీ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి




**శుభ తెలంగాణ :కందుకూరు ఆగస్ట్25 :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతి , అక్రమాలు మరియు అరాచకాలు పెట్రేగిపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు , పడుతున్న కష్టాలు స్వయంగా తెలుసుకోవడం కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పేరుతో ప్రజలతో మమేకమై పాదయాత్ర చేస్తుంటే నూజివీడు దగ్గర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలు శుక్రవారం పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులపై రాళ్లు విసరడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న లోకేష్ బాబుకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే చూస్తూ ఓర్వలేని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాదయాత్ర చేస్తున్న వారిపై రాళ్లు విసిరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను , రౌడీమూకలను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ అధికారులు వారిని వదిలిపెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులపై పోలీసులు ప్రవర్తించిన తీరు దుర్మార్గమన్నారు. పోలీసు యంత్రాంగం పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు , కార్యకర్తలకు రక్షణగా ఉండాలే తప్ప అధికార పార్టీ నాయకులకు సహకరించి దాడి చేయించేవిధంగా వారికి పోలీసులు అండగా నిలబడడాన్ని మోషే తప్పుపట్టారు. పాదయాత్ర సందర్భంగా ఘర్షణ వాతావరణం చోటుచేసుకుందంటే దానికి పోలీసు అధికారులే బాధ్యత వహించాలన్నారు. పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులపై రాళ్లువిచిరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరిమూకలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మోషే డిమాండ్ చేశారు.

# బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 105వ జయంతి వేడుకలు

చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గోరంట్ల నారాయణ



**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట) ఆగస్టు 27:** చిలకలూరిపేట పట్టణంలో ఈరోజు బిపి మండల్ జయంతి ని శ్రీ కృష్ణా యాదవ్ అఫిషియల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సైపు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు వారి పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గోరంట్ల నారాయణ మాట్లాడుతూ బీ.సీ.లకు కేంద్రం లో ఓ బి సి రిజర్వేషన్స్ కల్పించిన మహానుభావులు బి.పి.మండల్ మండల్ సిఫార్సులు నేటికీ పాలకులు అమలు చేయడం లేదని బి సి లంతా కలసి రాబోయే కాలంలో మండల్ సిఫార్సుల అమలుకు ఉద్యించాల్సిన్ అవసరం ఏర్పడిందని అన్నారు స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాలు దాటినా బి సి లకు చట్టసభల్లో రిజర్వషన్లు లేవని దుర్భర జీవితం అనుభవిస్తున్నారని అన్నారు జనగణన లో బి సి జనాభాను లెక్కిచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు బి సి ఉద్యోగులకు ప్రమోషన్స్ లో రిజర్వేషన్స్ అమలు చేయాలని జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే యంపి సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు బి పి మండ ల్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు అధ్యక్షులు గోలి భాను ప్రకాష్ యాదవ్ కార్యదర్శి నర్రా నాగరాజు యలాగాల నాగయ్య మసిముక్కల శ్రీనివాసరావు మహాత్మ జ్యోతీ రావు పూలే అధ్యక్షులు ఉప్పల భాస్కర్ రావు నాయక్ బి సి ఉద్యోగుల సంఘ జిల్లా కార్యదర్శి పోటు శ్రీనివాసరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్విరామంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ల సేవలు



**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట )ఆగస్టు 25:** పేదలకు పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. స్థానిక గడియార స్తంభం, ఎన్ఆర్టీ సెంటర్లలో ఏర్పాటు చేసిన రెండు అన్న క్యాంటీన్ల వద్ద నిత్యం ఎంతోమంది పేదలకు భోజనాలు సరఫరా చేస్తున్నారు. శుక్రవారం(25.08.23) రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 965 మందికి భోజన సదుపాయం కల్పించారు. రెండు అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. శుక్రవారం తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్ సింగ్, తదితరులు సేవలు అందించారు.

# బీజేపీ తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం.

**డోర్నకల్ ఆగస్టు 25 శుభ తెలంగాణ :** డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో జై భవన్ లో బిజెపి విస్తృతస్థాయి సమావేశం లో బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ విద్యార్థులకు ఉపాధి కల్పించడం లేదని విద్యార్థులు రోడ్డుపైన తిరుగుతున్నారని రాష్ట్రంలోని పేదరికం ఇంకా పెరిగిపోతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు ప్రభాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ ప్రజలకు చేస్తున్న మోసాలు ఏదో ఒక కొత్త హామీ చెపుతూ అది పూర్తిగా అమ్ములు చేయటం లేదని అన్నారు దళిత బంధు దళితులకు మూడు ఎకరాల భూమి నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు ఇప్పటి నుంచి బిజెపి పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని అన్నారు ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు ఏసి బిజెపి పార్టీని బలోపేతం చేసి డోర్నకల్ గడ్డపై బిజెపి జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిళ దేవిక, బిజెపి ఇన్చార్జి లక్ష్మణ్ నాయక్ , బుల్లెట్ కృష్ణ, మండల అధ్యక్షులు నాగేష్, పట్టణ అధ్యక్షులు దేవా, గణేష్, ముఖ్య నాయకులు పెద్దలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అనాధ మహిళకు చేయూత..



**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని తిమ్మా నగర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన ధర్మశాలలో నివాసం ఉంటుంది రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎవరు లేని పరిస్థితి ఒక అనాధగా ఏమి లేని స్థితిలో బతుకుతున్న మహిళ కమలవ్వకు రెడ్ క్రాస్ సొసైటీ వారు గమనించి వారికి దుప్పటి టర్పాలిన్ కవరు 500 రూపాయలు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి రెడ్ క్రాస్ సొసైటీ తరఫున గుర్తించి తగిన సాయం అందించడానికి ముందుంటుందని వారు అన్నారు సందర్భంగా వారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు బుడాల నవీన్ కుమార్ బాన్సువాడ డిజైన్ అధ్యక్షులు వేణుగోపాల్ గ్రామస్తులు ముకుంద రెడ్డి మరియు నల్లాల సాయిలు అనాధ మహిళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తే దత్తత తీసుకోవడానికి నేను సిద్ధం.

- మధ్యవర్తులు ఎవరు ఉండకూడదు.
- ఇతర తీర్మానాలతో ఆ గోస పడలేను.




**శుభ తెలంగాణ :**గూడూరు మండలం పొనుగోడు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో దత్తత తీసుకున్న కోరే. వెంకన్న పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోరే వెంకన్న మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు నా దృష్టికి రాకముందుకే పాఠశాల ప్రధానోపాధ్యాయులైన పూల్ సింగ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను తీవ్ర స్థాయిలో చేసి పాఠశాల విద్యార్థులను రోడ్డుపైకి తీసుకువెళ్లి కొంతమంది రాజకీయ నాయకులు కలిసి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోకుండా వారికి లేనిపోని ఆలోచనలు నూరిపోసి వారి ఆలోచనలను, మనోభావాలను దెబ్బతీశారు. ఎవరు తీసుకున్న గొయ్యిలో వారే పడతారు అన్నట్టుగా సమస్యలకు కారకులైన వారే ఇప్పుడు ఈ పాఠశాలను వదిలిపెట్టి వేరే చోటికి బదిలీ అయ్యారు.అయినా గ్రామం పై ఉన్న ప్రేమతో అనురాగంతో గ్రామ ప్రజలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యను నా దృష్టికి తీసుకువచ్చి కొందరి చెప్పుడు మాటలు విని విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేసి వెళ్లిపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారనీ వేరే ఆలోచనలు నీ మనసులో రాకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ప్రగతికి బాటలు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారని కోర వెంకన్న పత్రిక సమావేశంలో తెలియపరిచారు. వెంకన్న మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం పరంగా నాకు దత్తత ఇచ్చి మధ్యవర్తులు లేని విధంగా నాకు పర్మిషన్ ఇవ్వాలని ఎవరి ప్రోద్బలంతో నాకు సలహాలు సూచనలు ఇవ్వకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభుత్వమే నాకు అన్ని విధాలుగా ఆదుకునేటట్టుగా చేయాలని అధికారులు హామీ ఇచ్చేంతవరకు నేను ఎటువంటి నిర్ణయం తీసుకోనని ఈ సమావేశంలో తెలియజేశారు. విద్యార్థులు కూడా ఎవరి చెప్పుడు మాటలు వినకూడదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మాటలు విని చదువు మీద శ్రద్ధ వహించి వారికి కావాల్సిన గమ్యాన్ని ఎంచుకొని ఆ దారి గుండా పయనించాలని ఉన్నత స్థాయిని అధిగమించాలని వెంకన్న సమావేశంలో కోరినారు. గ్రామ సర్పంచ్ ఇతర గ్రామాల సర్పంచులు కూడా విద్యార్థులకు బాసటగా నిలిచేది మీరు ఒక్కరు మాత్రమే అని అన్నారు. అతి తక్కువ విద్యార్థులు ఉన్న పొనుగోడు పాఠశాలలో అత్యధికంగా విద్యార్థులు రావడానికి పాఠశాల పేరును జాతీయస్థాయిలో గుర్తింపు పొంది ప్రత్యేకమైన నిధులు పాఠశాలకు కేటాయించే విధంగా గొప్ప స్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చెప్పుకునే విధంగా పేరు ప్రఖ్యాతలు సాధించిన మీరు ఈ పాఠశాలకు దూరం కావడం మాకు ఏమాత్రం ఇష్టం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు కోరే వెంకన్నను వేడుకుంటూ ఇంకా భవిష్యత్తులో విద్యార్థులు వారి జీవితాలు మెరుగుపరిచేందు మీరు ఒక్కరే చేయగలరని పత్రికా సమావేశంలో కోరే వెంకన్నను వేడుకున్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసి రజిత సోంనాయక్, రాములు తండా సర్పంచ్ లక్ష్మణ్ పడమటి తండా సర్పంచ్ హుస్సేనీ బాలు నాయక్, చైర్మన్ కత్తి అనిత వెంకన్న, పోనుగోడు ఉప సర్పంచ్ బిక్షపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో తెదేపాను ఎదుర్కోలేక జగన్ కుట్రలు: ప్రత్తిపాటి

- తప్పుడు కేసులతో సంస్కార హీనులుగా మిగిలిపోతున్నారు: ప్రత్తిపాటి
- ఎన్నికల సమయంలో బ్లాక్‌మెయిల్ చేసేందుకే తప్పుడు కేసులు: ప్రత్తిపాటి
- నూజివీడులో లోకేశ్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ : (చిలకలూరిపేట) ఆగస్టు 25** ఎన్నికల్లో తెదేపాను ఎదుర్కోలేక సీఎం జగన్ కుట్రలు చేస్తున్నారని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. చంద్రబాబుతో సహా తెదేపా నాయకులపై కేసులు పెట్టడంతోనే వైకాపా పని అయిపోయిందనే విషయం అర్థమైపోతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నూజివీడు యువగళం బస కేంద్రం వద్ద ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ తప్పుడు కేసులతో వైకాపా నాయకులు సంస్కార హీనులుగా మిగిలిపోతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో బ్లాక్‌మెయిల్ చేసే కుట్రలో భాగంగానే తప్పుడు కేసులు పెడుతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. 307 సెక్షన్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ తెదేపా నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి ఒత్తిడి మేరకు వైకాపా సన్నాసులంతా కలిసి లోకేశ్ పాదయాత్రను ఏదొక విధంగా అడ్డుకునేలా కుట్ర చేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. యువగళం పాదయాత్ర దెబ్బకు వైకాపాకు అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితిని ఎదుర్కొబోతుందని.. పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేనితనంతో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పాదయాత్ర మార్గంలో వైకాపా ఫ్లెక్సీలు, జెండాలతో పది మందిని పంపించి అల్లర్లు సృష్టించి ఏదొక విధంగా తెదేపా నాయకులపై కేసులు పెట్టాలనే కుట్ర చేస్తున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. ఎన్నికల్లో తెదేపాను ఎదుర్కొనే దమ్ము లేక తప్పుడు కేసులతో సంస్కార హీనులుగా మిగిలిపోతున్నారని అన్నారు. మేం సభ్యతతో పోతుంటే సంస్కార హీనులు ఇలాంటి తప్పుడు పనులు చేస్తున్నారని అని ప్రత్తిపాటి తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ కేసులను అడ్డుపెట్టుకోవాలనే దురాలోచనతోనే తెదేపా నాయకులపై ఎడాపెడా కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఒకపక్క ఓట్లు తొలగించడం.. మరోపక్క అక్రమ కేసులు పెట్టి ఎన్నికల సమయంలో లబ్ధి పొందాలనే దురుద్దేశం వైకాపాలో కనిపిస్తోందని ప్రత్తిపాటి అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయం వైకాపాలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టడం, లోకేశ్ పాదయాత్రకు అడ్డంగులు సృష్టించడం లాంటి పనులు చేతకాని సన్నాసులు చేస్తారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా దుర్భాషలాడే వైకాపా నాయకులను సంస్కార హీనులుగానే చూస్తారని ప్రత్తిపాటి వెల్లడించారు. రాజకీయాల్లోకి వచ్చేది గౌరవం కోసమే తప్ప సంస్కార హీనులుగా మిగిలిపోవడానికి కాదన్న విషయాన్ని వైకాపా నేతలు గుర్తించుకోవాలన్నారు. కృష్ణా జిల్లాలో తెదేపా నేతలపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే వైకాపా నాయకులు సన్నాసులుగా మిగిలిపోయే పరిస్థితి వస్తుందని ప్రత్తిపాటి హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్లలో వైకాపా ఫిర్యాదులు మాత్రమే స్వీకరిస్తున్నారని.. తెదేపా ఫిర్యాదులను కూడా నమోదు చేయడం లేదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వానికి తొత్తులా వ్యవహరిస్తున్న పోలీసులపై తెదేపా వచ్చాక చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఎంతో సౌమ్యులైన కొనకళ్ల నారాయణ, కొల్లు రవీంద్ర, అమెరికాలో ఉన్న ఆళ్ల గోపాలకృష్ణపై తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గమని... మంచి వ్యక్తులపై కేసులు పెడితే వైకాపా సన్నాసులకు ప్రజలే ఓట్ల రూపంలో బుద్ధి చెబుతారని ప్రత్తిపాటి హెచ్చరించారు. ఫ్యాన్‌కు ఓటేసిన వారిలో కూడా చాలామంది సైకిల్‌కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు..


# ఎన్నికల్లో తెదేపాను ఎదుర్కోలేక జగన్ కుట్రలు: ప్రత్తిపాటి



- తప్పుడు కేసులతో సంస్కార హీనులుగా మిగిలిపోతున్నారు: ప్రత్తిపాటి
- ఎన్నికల సమయంలో బ్లాక్‌మెయిల్ చేసేందుకే తప్పుడు కేసులు: ప్రత్తిపాటి
- నూజివీడులో లోకేశ్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న ప్రత్తిపాటి

శుభ తెలంగాణ :చిలకలూరిపేట ఆగస్టు 26, ఎన్నికల్లో తెదేపాను ఎదుర్కోలేక సీఎం జగన్ కుట్రలు చేస్తున్నారని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. చంద్రబాబుతో సహా తెదేపా నాయకులపై కేసులు పెట్టడంతోనే వైకాపా పని అయిపోయిందనే విషయం అర్థమైపోతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నూజివీడు యువగళం బస కేంద్రం వద్ద ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ తప్పుడు కేసులతో వైకాపా నాయకులు సంస్కార హీనులుగా మిగిలిపోతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో బ్లాక్‌మెయిల్ చేసే కుట్రలో భాగంగానే తప్పుడు కేసులు పెడుతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. 307 సెక్షన్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ తెదేపా నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి ఒత్తిడి మేరకు వైకాపా సన్నాసులంతా కలిసి లోకేశ్ పాదయాత్రను ఏదొక విధంగా అడ్డుకునేలా కుట్ర చేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. యువగళం పాదయాత్ర దెబ్బకు వైకాపాకు అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితిని ఎదుర్కొబోతుందని.. పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేనితనంతో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పాదయాత్ర మార్గంలో వైకాపా ఫ్లెక్సీలు, జెండాలతో పది మందిని పంపించి అల్లర్లు సృష్టించి ఏదొక విధంగా తెదేపా నాయకులపై కేసులు పెట్టాలనే కుట్ర చేస్తున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. ఎన్నికల్లో తెదేపాను ఎదుర్కొనే దమ్ము లేక తప్పుడు కేసులతో సంస్కార హీనులుగా మిగిలిపోతున్నారని అన్నారు. మేం సభ్యతతో పోతుంటే సంస్కార హీనులు ఇలాంటి తప్పుడు పనులు చేస్తున్నారని అని ప్రత్తిపాటి తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ కేసులను అడ్డుపెట్టుకోవాలనే దురాలోచనతోనే తెదేపా నాయకులపై ఎడాపెడా కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఒకపక్క ఓట్లు తొలగించడం.. మరోపక్క అక్రమ కేసులు పెట్టి ఎన్నికల సమయంలో లబ్ధి పొందాలనే దురుద్దేశం వైకాపాలో కనిపిస్తోందని ప్రత్తిపాటి అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయం వైకాపాలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టడం, లోకేశ్ పాదయాత్రకు అడ్డంగులు సృష్టించడం లాంటి పనులు చేతకాని సన్నాసులు చేస్తారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా దుర్భాషలాడే వైకాపా నాయకులను సంస్కార హీనులుగానే చూస్తారని ప్రత్తిపాటి వెల్లడించారు. రాజకీయాల్లోకి వచ్చేది గౌరవం కోసమే తప్ప సంస్కార హీనులుగా మిగిలిపోవడానికి కాదన్న విషయాన్ని వైకాపా నేతలు గుర్తించుకోవాలన్నారు. కృష్ణా జిల్లాలో తెదేపా నేతలపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే వైకాపా నాయకులు సన్నాసులుగా మిగిలిపోయే పరిస్థితి వస్తుందని ప్రత్తిపాటి హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్లలో వైకాపా ఫిర్యాదులు మాత్రమే స్వీకరిస్తున్నారని.. తెదేపా ఫిర్యాదులను కూడా నమోదు చేయడం లేదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వానికి తొత్తులా వ్యవహరిస్తున్న పోలీసులపై తెదేపా వచ్చాక చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఎంతో సౌమ్యులైన కొనకళ్ల నారాయణ, కొల్లు రవీంద్ర, అమెరికాలో ఉన్న ఆళ్ల గోపాలకృష్ణపై తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గమని... మంచి వ్యక్తులపై కేసులు పెడితే వైకాపా సన్నాసులకు ప్రజలే ఓట్ల రూపంలో బుద్ధి చెబుతారని ప్రత్తిపాటి హెచ్చరించారు. ఫ్యాన్‌కు ఓటేసిన వారిలో కూడా చాలామంది సైకిల్‌కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు.


# పెంటేల బాలాజి ఆధ్వర్యంలో పేట జనసేన పార్టీ తరుపున ఉచిత మెడికల్ క్యాంపు




**శుభ తెలంగాణ :పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 26:**పెంటేల బాలాజి ఆధ్వర్యంలో చిలకలూరిపేట జనసేన పార్టీ తరుపున కట్టుబడివారి పాలెం గ్రామం నందు శనివారం అనగా 26-08-2023 న ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఉచితంగా చుక్కడాలు తీపించడం జరుగుతుంది ఉచితంగా మందులు అందించడం జరుగుతుంది పూర్తి ఉచితంగా కళ్ళజోళ్ళు ఇవ్వటం జరుగుతుంది చిలకలూరిపేట నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న తోట రాజా రమేష్



**శుభ తెలంగాణ : పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 26 :**చిలకలూరిపేట జనసేన పార్టీ మరియు ఎడవల్లి గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజ రమేష్ పాల్గొని మెడికల్ క్యాంపు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో చిలకలూరిపేట జనసేన పార్టీ పనిచేస్తుందని అన్నారు చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించటం పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా ఎడవల్లి గ్రామ జనసేన పార్టీ నాయకులు రామిశెట్టి రంగా వేల్పుల పవన్ పనిచేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఎడపల్లి గ్రామ ప్రజలు సుమారు 400 మంది ఉచితంగా వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగిందని అన్నారు రానున్న కాలంలో చిలకలూరిపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్బాషా చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్ సాంబ లీలా కిషోర్ గంగయ్య స్టీల్ అంజి పసుపులేటి సాయి వెంకటేష్ పార్టీ వీర మహిళలు కోటేశ్వరమ్మ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు .

# డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించనున్న మంత్రి వర్యులు విడదల రజిని, మేరుగ నాగార్జున



**శుభ తెలంగాణ :**శనివారం (26-8-2023) సాయంత్రం 3:30 గంటలకు యడ్లపాడు మండలం వంకాయలపాడు కొండవీడు రోడ్డులో 21.17 కోట్లతో నిర్మించిన డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించనున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు విడదల రజిని, రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రివర్యులు మేరుగ నాగార్జున ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు, కార్యకర్తలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపిపిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, అభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాం.

# అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ రవీందర్ దత్తు బాధ్యతల స్వీకరణ..



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 25 శుభ తెలంగాణ :** అబ్దుల్లాపూర్మెట్ నూతన తహసీల్దార్ రవీందర్ దత్తు బాధ్యతలను స్వీకరించారు. వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించిన రవీందర్ దత్తు ఇటీవల జరిగిన ఎలక్షన్ బదిలీలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వచ్చారు. అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అశోక్ రెడ్డి పదోన్నతి పై వెళ్లాడు. రవీందర్ దత్తు ను అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ గా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ నియమించారు. ఈ మేరకు గురువారం రవీందర్ దత్తు అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ బాధ్యతలను స్వీకరించారు.

# ఎమ్మెల్యే నిధులతో వీధిలైట్లు ఏర్పాటు



**వలిగొండ ఆగస్టు 25 శుభ తెలంగాణ** :వలిగొండ మండలంలోని ముద్దాపురం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సీడీపీ నిధులతో గ్రామానికి వీధి లైట్స్ ఏర్పాటు కోసం ఒక లక్ష పదివేల రూపాయలు( 1,10,000) నిధులతో వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే శేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి ధర్మారెడ్డి, మండల ప్రచార కార్యదర్శి సామ నర్సిరెడ్డి, దశరథరెడ్డి, వాకిటి చిన్న వెంకట్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ వాకిటి శ్రీనివాస్ రెడ్డి , వాకిటి గంగిరెడ్డి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్న వాకిటి అనంతరెడ్డి

- ప్రజల సేవకై వస్తున్న ఆశీర్వదించండి
- భువనగిరి బరిలో వాకిటి అనంతరెడ్డి
- ఆయన వెంట కదిలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**వలిగొండ ఆగస్టు 25 శుభ తెలంగాణ :**భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వలిగొండ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాకిటి అనంతరెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీభవన్లో శుక్రవారం దరఖాస్తు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ,ఎంపిటిసి సామ రామ్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బద్దం సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకిశాల పరమేశ, కొడితల కరుణాకర్, బండారు మైపాల్ రెడ్డి ,కసిర బోయిన మత్స్యగిరి ,చిలుమల మల్లారెడ్డి, జిల్లా నరేందర్ పిశాటి సత్తిరెడ్డి, వాకిటి శరత్ పవన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి విస్తృతస్థాయి సమావేశం.



**డోర్నకల్ ఆగస్టు 25 శుభ తెలంగాణ :**డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో జై భవన్ లో బిజెపి విస్తృతస్థాయి సమావేశం లో బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ విద్యార్థులకు ఉపాధి కల్పించడం లేదని విద్యార్థులు రోడ్డుపైన తిరుగుతున్నారని రాష్ట్రంలోని పేదరికం ఇంకా పెరిగిపోతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు డోర్నకల్ నియోజవర్గం బిజెపి అభ్యర్థి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు చేస్తున్న మోసాలు ఏదో ఒక కొత్త హామీ చెపుతూ అది పూర్తిగా అమ్ములు చేయటం లేదని అన్నారు దళిత బంధు దళితులకు మూడు ఎకరాల భూమి నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు ఇప్పటి నుంచి బిజెపి పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని అన్నారు ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు ఏసి బిజెపి పార్టీని బలోపేతం చేసి డోర్నకల్ గడ్డపై బిజెపి జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిళ దేవిక, ప్రభాస్ నాయక్ , బుల్లెట్ కృష్ణ, మండల అధ్యక్షులు నాగేష్, పట్టణ అధ్యక్షులు దేవా, గణేష్, ముఖ్య నాయకులు పెద్దలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు



- శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ ఆసుపత్రి
- అన్ని వనరులతో ఆసుపత్రిని పునర్నిర్మించాలి
- ఎన్నికల కోసమే మంత్రి హరీష్ రావు శంకుస్థాపన
- ఒక కోటి 50 లక్షల తో కాకుండా 20 కోట్లతో ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్

**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 25 శుభ తెలంగాణ :**ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల లబ్ది కోసమే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల శిలాఫలకాలను వేస్తుందని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కోదండ రెడ్డి.. టిపిసిసి ప్రచార కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు దండెం రాంరెడ్డి, టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ఇతరులతో కలిసి మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరుకున్న ఆసుపత్రి పరిస్థితితోపాటు ఆసుపత్రిలో వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలను అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. దాదాపు 60 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఆసుపత్రి క్రమంగా శిథిలావస్థకు చేరుకుందని వెంటనే ఆసుపత్రి పునర్నిర్మాణం జరగాలన్నారు. పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడా వసతులు లేక ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి లక్షలు హెచ్చిస్తున్నారని అన్నారు. చాలీచాలని అరకొర వసతులతో కాకుండా అన్ని వనరులతో ఆసుపత్రిని పునర్నిర్మించాలన్న ఉద్దేశంతో మూడేళ్ల క్రితం ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ 13 అంశాలతోపాటు ఆసుపత్రి అంశాన్ని చేర్చి ప్రభుత్వానికి నివేదించామని ఈ క్రమంలో బడ్జెట్ సమావేశాలు జరిగినా బడ్జెట్ కేటాయింపులేమి జరగలేదన్నారు. ఆసుపత్రి పునర్నిర్మాణం కోసం కోటి యాభై లక్షల నిధులతో ఈ నెల 17న మంత్రి హరీష్ రావు శిలాఫలకాన్ని ప్రారంభించారని అన్నారు. ఆసుపత్రి పరిధిలో పరిసర గ్రామాలెన్నో ఉన్నాయని నిత్యం 200ల నుంచి 300 ల మంది ప్రజలు వైద్య సేవలు ఉపయోగించుకుంటారని ఆసుపత్రి పునర్నిర్మాణానికి ఈ నిధులు సరిపడవని రూ. 18 కోట్లు కేటాయించి అత్యాధునిక వసతులతో 50 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలన్నారు. ఈ ప్రాంత ప్రజలను ఇంతగా నిర్లక్ష్యానికి గురి చేయడం తమను కలవరపెడుతుందని పదేళ్లయిన ఈ ప్రాంతం వెనుకబడిపోగా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల తరుణంలో ఎన్నికల లబ్ది కోసమే అభివృద్ధి పనుల శిలాఫలకాలు వేస్తుందని ఇప్పటికే ఆసుపత్రి పునర్నిర్మాణం జరిగి ఉంటే తమకు అలాంటి అభిప్రాయం ఉండేది కాదని ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే పనులు చేపట్టాలని అన్నారు. తమకు ప్రజల సంక్షేమం అభివృద్ధి ముఖ్యమని ఎన్నికల పేరుతో హడావుడిగా అభివృద్ధి పనుల పేర శిలా ఫలకాలు వేయడం కాదని ఆసుపత్రి పునర్నిర్మాణం వెంటనే చేపట్టకపోతే నిరసన వ్యక్తం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ
ఎంపీపీ యాచారం మండల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దిండి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, శ్రీదర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హతిరామ్, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నర్సింగ్, వార్డ్ మెంబర్ కాంటేకర్ రాహుల్, మాజీ సేవాదళ్ చైర్మన్ రాంబాబు, తాంద్ర నర్సింహా, మనీష్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని గంజాయి బ్యాచ్ నుంచి కాపాడండి...

**దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు...**



**ఎల్బీనగర్, ఆగస్టు 25 శుభ తెలంగాణ :**గంజాయి రహిత ఎల్బీనగర్ కోసం బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి చేపట్టిన 48 గంటల నిరసన దీక్షకు మద్దతుగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సంఘీభావం తెలిపారు. సామ రంగా రెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్బీనగర్ పోలీసుల చేతిలో గిరిజన మహిళ దాడికి గురైన ఘటన మర్చిపోకముందుకే నందనవనంలో దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం జరగడం చాలా బాధాకరమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలి, దళిత మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మైనర్ బాలికకు అన్యాయం జరిగితే పరామర్శించేది పోయి ఆత్మీయ సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు అన్నారు ఏ రోజు కూడా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నందనవనం పోయి ప్రజల గోడు పట్టించుకోలేదన్నారు. ప్రజలు ఓటు వేసి నప్పుడు బీరు బిర్యాని కి అమ్ముడుపోతే ఆగం అవుతున్నారు, ఓటు వేసేటప్పుడు ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని చెప్పారు. ఒక్కసారి అవకాశం ఇస్తే పేద ప్రజల బతుకులు మారుతాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, రాగుల వెంకటేశ్వర రెడ్డి, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, పవన్ కుమార్, బిజెపి రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, విజయ్ కుమార్, భాజపా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సుపాసుల పంపిణిలో దాతల సహకారం మరువలేనిది : హయత్ నగర్ - 1 డిపో మేనేజర్ రఘు




**ఎల్బీనగర్, ఆగస్ట్ 25 శుభ తెలంగాణ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం కొరకు బస్సు పాసులు అందించడంలో దాతల సహకారం మంచిది అని మేనేజర్ రఘు తెలిపినారు. శుక్రవారం హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో వైకేఆర్ డెవలపర్స్ అధినేత మదన్ రెడ్డి వారి నాన్న పేరు మీదుగా జడ్పీహెచ్ఎస్ స్కూలుకు 501 మందికి, యూపీఎస్ స్కూలుకు 200 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు అందిచడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైకేఆర్ సంస్థ ప్రతినిధులు భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పేద విద్యార్థులకు సహాయం అందించడంలో ముందుకు వస్తున్నా సంస్థ వారికి, ఆర్టీసీ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, డిపో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీజీ సెట్ ఫలితాల్లో హయత్ నగర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ఎల్బీనగర్, ఆగస్ట్ 25 శుభ తెలంగాణ :**తెలంగాణ స్టేట్ కామన్ పీజీ సెట్ ఎంట్రన్స్ 2023 ఫలితాల్లో హయత్ నగర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు మంగళవారం ప్రకటించిన ఫలితాలలో కళాశాలకు చెందిన భరత్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయిలో రాజనీతి శాస్త్రంలో మూడవ ర్యాంకు సాధించాడు ఎంఏ లింగ్విస్టిక్స్ లో తిరుమల్ అనే విద్యార్థి 78వ ర్యాంకు, రాజనీతి శాస్త్రంలో మహేష్ 257వ ర్యాంకు, నరేందర్ 307వ ర్యాంకు, ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో లెనిన్ అనే విద్యార్థి 351 ర్యాంకు, ఉస్మానియా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో భార్గవి 142వ ర్యాంకు, ఎమ్మెస్సీ సైకాలజీ సృజన 138వ ర్యాంకు సాధించారు. రాజనీతి శాస్త్రంలో ఉన్నత ర్యాంకు సాధించిన భరత్ ను ఇతర విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. జ్యోత్స్న ప్రభ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసరెడ్డి, రాజనీతి శాస్త్ర విభాగాధికారిణి డాక్టర్ జహీదా బేగం, అధ్యాపకులు అభినందించారు.

# జే. సి పెయింటింగ్ షాప్ ప్రారంభోత్సవం

జే. సి ఎంటర్ప్రైజెస్ ప్రారంభించిన మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనకాదసుల రామచంద్రయ్య శర్మ



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ బిఆర్ఎస్ నాయకులతో కలిసి నూతన జే.సి పెయింటింగ్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాము, బిఆర్ఎస్ నాయకులు సుదీర్ బాబు, అనపురం రవి, సతీష్ రెడ్డి, ధర్మారపు యాకయ్య, బోగోజు భద్రయ్య చారి, శ్రీను, శ్రీకాంత్, ప్రశాంత్, జనార్ధన్, బిక్షపతి, సుమన్, ఇసాక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి రాజకీయ జాయింట్ యాక్షన్ ఎన్నిక

సన్నాయిల వెంకటేష్ యాదవ్



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని.నసర్లపల్లి గ్రామానికి చెందిన సన్నాయిల వెంకటేష్ తెలంగాణ విద్యార్థి రాజకీయ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎన్నికయ్యారు తెలంగాణ విద్యార్థి రాజకీయ జాయింట్ యాక్షన్ కమిటీ నల్గొండ జిల్లా ఇన్చార్జిగా చెందిన సన్నాయిల వెంకటేష్ యాదవ్ ను నియమించారు రాష్ట్ర కమిటీ నియామక పత్రాన్ని అందజేశారు ప్రస్తుతం నల్లగొండ లోని నాగార్జున డిగ్రీ కాలేజీలో జువాలజీ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ అయన పై నమ్మకంతో ఈ బాధ్యతలనులను అప్పగించిన చైర్మన్ చంద్రశేఖర్, రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నరసింహ, ప్రధాన కార్యదర్శి బోడ వంశీ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు అప్పగించిన ఈ బాధ్యతకు తగు న్యాయం చేస్తానని సందర్భంగా ఆయన తెలిపారు

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com